మోతెక్కుతున్న 'అద్దె'ల దరువు

- కేపీహెచ్‌బీలో ఇష్టారీతిగా రెంట్లు పెంచుతున్న ఇంటి యజమానులు
- సామాన్యుడే కాదు.. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కూడా బెంబేలు
- ఒకేసారి 20-35 శాతం పెంచడంతో ఖాళీ చేస్తున్న జనం



కేపీహెచ్‌బీలో ఓ ఇంటికి టూ లెట్ బోర్డు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వీకర్ సెక్షన్.. నేడు ఆ ప్రాంతం కాస్ట్‌లీ ఏరియా. 1985-86 నుంచి 2024 వరకు కూడా అందరికీ అందుబాటు ధరల్లో ఇండ్లు అద్దెకు దొరికే ప్రాంతం. 2025 ఆరంభం నుంచే అద్దెలు ఎడాపెడా పెంచేందుకు ఇళ్ల యజమానులు తీసుకున్న నిర్ణయంతో సామాన్యులు నివసిస్తున్న ప్రాంతంలో ఏ ఇద్దరు కలిసినా ఇదే చర్చ. ఆసియా ఖండంలోనే అతిపెద్దకాలనీగా కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు పేరుగాంచింది. పేద, మధ్య, సంపన్న వర్గాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఇక్కడ పెరుగుతున్న అద్దెలతో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతుండటంతో ఇక్కడి అద్దెలను భరించే స్థోమత లేని వారు ఇతర ప్రాంతాలకు మకాం మార్చే పనిలో నిమగ్నమయ్యారు.

కేపీహెచ్‌బీ ఎల్‌ఐజీలో రూ.5 వేలకు అద్దెకు ఉంటున్న శ్రీనివాసరావు ఓనర్ ఒక్కసారిగా రూ.8 వేలు పెంచుతున్నారనడంతో అతడు ఏప్రిల్ నెలలో ఖాళీ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. గత 15 ఏళ్లుగా రూ.1000 నుంచి అద్దెకు ఉంటుండగా.. తాజాగా రెండేళ్ల క్రితమే ఇంటి యజమాని రూ.3వేలు పెంచడంతో ఏం చేయాలో అర్థం కాక తాను అంత ఇవ్వలేను ఖాళీచేస్తానని చెప్పడంతో ఓనర్ ఒకే అని చెప్పారట. కనీసం అద్దె తగ్గిస్తారా? అని కోరినా ఉంటే ఉండండి.. లేదంటే ఖాళీ చేయండి అని ఖరాఖండిగా చెప్పడం బాధగా ఉందని వాపోయాడు.

కేపీహెచ్‌బీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2లోని ఎంఐజీల్లో నివాసం ఉంటున్న నాగరాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తన ఇద్దరు పిల్లలతో నాలుగేళ్లుగా నివసిస్తుండగా.. రూ.15 వేలు అద్దె చెల్లిస్తున్నాడు. తను వేరేచోటికి వెళ్తున్నా.. తనకు తెలిసిన వారికి ఇళ్లు ఇస్తారా అంటే రూ.21వేలని ఓనర్ తెలిపాడు.. మీకైనా సరే పెంచాలనుకున్నా, మీరే వెళ్తున్నారని చెప్పడం తనకు మంచిదైందని చెప్పారట. పైన పేర్కొన్న రెండు ఉదాహరణలే కాదు.. ఇలా నెల రోజులుగా కేపీహెచ్‌బీలో అద్దెకు ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

ఈఏడాది 20 శాతానికి పైగా పెంచారు..

నేను 25 ఏళ్లుగా ఇంటి యజమానులకు, అద్దెదారులకు మధ్యవర్తిగా ఉంటూ కమీషన్ తీసుకుంటున్నా. కానీ ఈఏడాది 20 శాతానికి పైగా అద్దెలు పెంచేశారు. గతంలో పేదలు ఉండే ఇళ్లకు కూడా తాజాగా 30 శాతం వరకు అద్దెలు పెంచారు. కూలీ పనులు, చిన్నపాటి ఉద్యోగులేకాదు.. లక్ష జీతం అందుకునే సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కూడా అద్దెలను చూసి భయపడుతున్నారు. ఇంటి అద్దెలకు భయపడి కొన్ని కుటుంబాలు తక్కువ అద్దె ఉండే ఇంట్లో సర్దుకుపోదామని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.



\- నల్లపాటి మురళీధర్‌రావు, కేపీహెచ్‌బీ మూడోఫేజ్

అద్దెలు బాబోయ్ అద్దెలు

కేపీహెచ్‌బీ.. సంపన్న వర్గాలు, వ్యాపార, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఆవాసంగా మారింది. మెట్రో, ఎంఎంటీఎస్, బస్సుల కోసం చేరువలో ఉండటంతో ఇక్కడ నివసించేందుకు ప్రజలు ఎగబడుతున్నారు. దీంతో అద్దెల మీద బతుకుతున్న వారికి ఇది వరమే. కానీ సామాన్యుడు కేపీహెచ్‌బీలో ఎలా జీవించాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ పేర్లు చెప్పి అద్దెలు ఎడా పెడా పెంచుతుండటంతో ఇక్కడ ఉండాలన్న ఆశ ఉన్నా అద్దెల భారంతో ఖాళీ చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నారు. ఎల్‌ఐజీల్లో రూ.6వేలకు ఇల్లు దొరికే పరిస్థితి లేదు. ఇక అపార్ట్‌మెంట్స్‌లో అయితే సింగిల్ బెడ్‌రూం రూ.12వేల నుంచి రూ.20వేల మధ్య, అలాగే డబుల్ బెడ్‌రూం అయితే రూ.13,500 నుంచి రూ.25వేల వరకు ఉన్నాయి. ఇక ట్రిపుల్, ఫోర్ బెడ్‌రూం, డూప్లెక్స్ పార్కులు, మైదానాలు, బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, స్కూల్స్, కాలేజీలు, మార్కెట్లు, మాల్స్ థియేటర్స్‌కు సమీపంలో ఉండే అపార్ట్‌మెంట్స్, వ్యక్తిగత గృహాలకు అద్దెలు ఎంత అనేది చెప్పలేని పరిస్థితిలో ఉంది.

అద్దెదారులకు సూచనలు ఇవీ..

- ఎడాపెడా అద్దెలు పెంచకుండా ఉండేందుకు సదరు ఇంటి యజమానితో రూ.20 స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్ చేయించుకోవాలి. ప్రతీ ఏట లేదా రెండేళ్లకు ఒకసారి 10శాతం లేదా 15 శాతం పెంచుకునేలా అగ్రిమెంట్ చేయించుకోవడం మంచిది.
- అద్దెకు ఉండే అపార్ట్‌మెంట్ లేదా వ్యక్తిగత గృహం ఏదైనా సరే.. వేసవిలో నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా ఉందా? నెలనెలా మెయింటనెన్స్ ఎంత? అన్నది తెలుసుకున్న తర్వాతనే ఆ ఫ్లాట్‌లో చేరే నిర్ణయం తీసుకోవాలి.
- స్కూల్ లేదా కాలేజీకి వెళ్లే పిల్లలు ఉన్న వారు నివాసం ఉండే ఇంటినుంచి దూరం ఎంత ఉందనేది చెక్ చేసుకోవాలి. ఇంటి వద్దకు ఆయా ఇనిస్టిట్యూషన్స్ బస్సు లేదా వ్యాన్ వస్తుందా అనేది తెలుసుకోవాలి. సదరు ఇంటికి భద్రత ఉందా లేదా అనేది కూడా ముఖ్యమే.
- అద్దెకు ఉండే వారు పిల్లలు ఆడుకునేందుకు మైదానం, కాసేపు సేద తీరేందుకు పార్కులు, కళలు.. నృత్యాలపై ఆసక్తి ఉన్న వారు సమీపంలో శిక్షణా కేంద్రాలు ఉన్నాయా అనేది చూసుకోవాలి. స్కేటింగ్, క్రికెట్ వంటి వాటికోసం ఆరా తీస్తే మంచిది.
- ఇంటికి పదేపదే బంధుమిత్రుల రాకపోకలు ఉంటే కూడా ముందే ఓనర్‌కు చెప్పాలి. పార్కింగ్, నీటి వినియోగం గురించి సమస్య లేకుండా ఉన్న ఇంట్లోకి వెళితే మంచిది. ఇంటికి వచ్చే వారిపై సదరు ఓనర్ ప్రవర్తన ఎలా ఉంటుందనేది చేరకముందే అక్కడ ఉండే వారి నుంచి సమాచారం సేకరించాలి.
- అద్దెకు ఉండే ఇల్లు లేదా అపార్ట్‌మెంట్‌లో ముందుగా బైక్‌లు, కార్లకు పార్కింగ్ అని చెప్పడం కాదు. ఎక్కడ ఇస్తారనేది కూడా స్పష్టత తీసుకున్న తర్వాతనే ఇంటి అడ్వాన్స్ ఇస్తే మంచిది. లేదంటే రోడ్డు మీదే వాహనాలను పార్కింగ్ చేసుకోవాల్సి వస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలి.
- వ్యక్తిగత గృహ సముదాయాల్లో చాలా వరకు రాత్రి సమయాల్లో గేట్లు తీస్తే ఊరుకోరు. మీరు బయటకు పోవడం, రావడం ఎప్పుడనేది ముందే మాట్లాడుకోవడం మంచిది.
- పార్టీలు, దావత్ పేరుతో చీటికి మాటికి సమావేశం అయ్యే ఆలోచన ఉన్న వారు ఆ విషయం ఇంటి యజమానికి తెలియజేయాలి. లేదంటే తక్షణమే ఇల్లు ఖాళీ చేయాలంటారు. ఈ విషయంలో ముందే మేల్కొంటే మంచిది.
- ఇంట్లో ఎంత మంది ఉంటారనేది ముందే చెప్పండి. అలా కాకుండా ముందు ఇద్దరు వచ్చి ఆ తర్వాత అమ్మానాన్న, తమ్ముడు, మరదలు అని చెబితే ఒప్పుకోరు.
- తక్కువ అద్దెకు దొరుకుతుందని ఏ ఇంట్లో పడితే ఆ ఇంట్లో చేరకూడదు. గతంలో ఆ ఇంటి పరిస్థితి ఏంటి? అద్దె తగ్గడానికి కారణాలు ఏంటి? అనేది తెలుసుకున్న తర్వాతే చేరండి. లేదంటే ఆ తర్వాతి సంవత్సరమే 30శాతం వరకు అద్దె పెంచినా ఆశ్చర్యపోనవసరం లేదు.


ఆటోమేటిక్ బీపీ కియోస్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఆటోమేటిక్ బీపీ కియోస్క్ ప్రారంభం

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నల్లచెరువు పార్కులు ఆటోమేటిక్ బీపీ కియోస్క్, హోలిస్టిక్ హాస్పిటల్ ఎండి డాక్టర్ వీఎస్ రామచంద్ర, సీనియర్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. బీపీ కియోస్క్, పార్కులో ఉదయం వాకింగ్ చేసుకునే వారికి రక్తపోటు కియోస్క్‌లు అపాయింట్‌మెంట్ అవసరం లేకుండా ప్రజలు తమరక్తపోటును సులభంగా తనిఖీ చేయడంలో సహాయపడతాయన్నారు. అధిక రక్తపోటు గురించి అవగాహన పెంచడంలో కూడా ఇవి సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మార్కెటింగ్ మేనేజర్ చంద్రశేఖర్, సంతోష్, ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు.


వైద్యశిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వైద్య సిబ్బంది

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): ఓమ్ని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జన్, గైనకాలజీ ప్రాథమిక పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, ఓమ్ని హాస్పిటల్ సీఓఓ వారిస్, జీఎం శ్రీనివాస్, సుభాష్‌గౌడ్, నాగరాజు, ఆరోగ్యరెడ్డి, జస్వంత్, అసిఫ్‌ఖాన్, కృష్ణరెడ్డి, అశోక్, సావిత్రి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పడుతాం: ఎమ్మెల్యే మాధవరం

ఫతేనగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఉదయం ఫతేనగర్ ప్రభాకర్‌రెడ్డినగర్‌లో ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, ప్రభాకర్‌రెడ్డినగర్ బస్తీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): మహనగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు 900 ఎంఎం డయావాల్వులు అమర్చనున్నారు. ఈ పనులు సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం 6గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.

- ఓ అండ్‌ఎం డివిజన్-6 ఫతేనగర్, ఓఅండ్‌ఎం డివిజన్-9 కూకట్‌పల్లి, భాగ్యనగర్, వివేకానందనగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్‌నగర్, మోతీనగర్, గాయత్రీనగర్, బాబానగర్, కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హస్మత్‌పేట్
- ఓఅండ్‌ఎం డివిజన్-12 చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, ఆదర్శనగర్, భరత్‌సింగ్‌నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ
- ఓ అండ్ ఎం డివిజన్-14 చెర్లపల్లి, సాయిబాబానగర్, రాధిక
- ఓఅండ్‌ఎం డివిజన్-15 కొండాపూర్‌బోయిన్స్, మాదాపూర్‌లోనికొన్ని ప్రాంతాలు
- ఓ అండ్ ఎం డివిజన్-17 హఫీజ్‌పేట, మియాపూర్
- ఓ అండ్‌ఎం డివిజన్-21 కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం
- ఓ అండ్ ఎండి డివిజన్-22 నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండిమైసమ్మ, తెల్లాపూర్

తాగునీరు రోడ్డుపాలు


తులసీనగర్ వీధిలో నుంచి గాయత్రీనగర్‌లోకి ప్రవహిస్తున్న నీరు

అల్లాపూర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఓ పక్క వేసవి ముంచుకొస్తోంటే, తాగునీటి కటకట అలారం మోగుతుండగానే జలమండలి సరఫరా చేసే నీటిని కొందరు వృథా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తులసీనగర్‌లో కొందరు తమ సంపుల్లో కనీసం స్టాప్ వాల్వ్ అమర్చుకోకపోవడంతో సంపు నిండిపోయి నీరు రోడ్డుమీద పారుతోంది. ఓ పక్క గాయత్రీనగర్‌లోని కొన్ని ప్రాంతాలకు సరిపడా నీరు సరఫరా కావటం లేదని ఇంకో పక్క ఇలా వృథా చేయటం ఆవేదక కల్గిస్తోందని వారు వాపోతున్నారు. ఈ విషయమై జలమండలి అధికారి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్‌ను వివరణ కోరగా నీటిని వృథా చేయరాదని, సంపుల్లో స్టాప్ కాక్ వాల్వ్ అమర్చుకుని నీటివృథా అరికట్టే బాధ్యత ఇంటి యజమానిదేనని, రూల్స్ అతిక్రమించి నీటివృథాకు పాల్పడితే పెనాల్టీ విధించడమే కాక చట్ట రీత్యా చర్యలుంటాయని హెచ్చరించారు.

బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

- యువకుడితో పాటు ఇరు కుటుంబ సభ్యులపై కేసు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహం చేసుకుంటున్న యువకుడితో పాటు కుటుంబ సభ్యులపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు చెందిన ఓ మైనర్ బాలిక(16)ను ఎస్బీనగర్‌కు చెందిన ఓ యువకుడు(23) కొంపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఆదివారం వివాహం చేసుకుంటున్నారనే సమాచారంతో శిషు సంక్షేమ శాఖ అధికారులు దాడులు చేశారు. ఆమె మైనర్‌గా అని తేలడంతో పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిషు సంక్షేమ శాఖ అధికారుల ఫిర్యాదుతో యువకుడితో పాటు ఇరు కుటుంబాల సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. మైనర్ పేరు తెల్పకపోయినా.. పోలీసులు మేజర్ అయిన అబ్బాయి పేరు, వివరాలను దాచిపెట్టడం అనుమానాలకు తావిస్తోంది.

గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా గాయపడిన వ్యక్తి మృతి

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లి పురపాలక సంఘం దూలపల్లిలోని సాయిరాం సైకిల్ స్టోర్ వెనకభాగంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా ఈ నెల 5వ తేదీన రాత్రి మంటలు చెలరేగి ఇద్దరికి గాయాలయ్యాయి. తీవ్రగాయాలకు గురైన రతన్‌లాల్(58) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ షాపులు వెలవెల..

- మటన్ షాపులు, ఫిష్ మార్కెట్లు కళకళ



కస్తమర్లతో రద్దీగా ఉన్న మటన్ షాపు, ఫిష్ మార్కెట్

బాలానగర్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): ఆదివారం ముక్కలేనిదే ముద్ద దిగదు. కూలీనాలి చేసుకునే వారే కాదు ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఎవరొచ్చినా చికెన్ లేదా మటన్ ఉండాల్సిందే. పొరుగు రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వెలుగు చూడడంతో తెలంగాణ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ సోకకుండా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. దీంతో ఆదివారం నిత్యం రద్దీగా ఉండే చికెన్ సెంటర్లు గిరాకీలు లేక వెలవెల పోయాయి. మటన్ ఖరీదు కిలో రూ.800 పైమాటే పలుకుతుండడడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు మటన్ వైపు చూడకుండా తక్కువలో వచ్చే చికెన్‌నే ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఇపుడు బర్డ్ ఫ్లూ పుణ్యమా అని చికెన్‌ను ఇంటికి తెచ్చుకోక, హోటళ్లలో తినలేక పప్పు, కూరగాయలతో సరిపెట్టు కోవాల్సి వచ్చింది. ఇక మాంసం ఉండాల్సిందే అని భావించన కొందరు మటన్ షాపుల వద్ద క్యూకట్టి మటన్‌ను కొనుగోలు చేస్తే మరికొందరు చేపలు, సీ ఫుడ్స్ వైపు మొగ్గు చూపారు. చికెన్ షాపులు ఖాళీగా ఉంటే మటన్, ఫిష్ మార్కెట్లు మాత్రం కస్టమర్లలో కళకలలాడాయి.

కులగణనకు కానరాని స్పందన


బాలానగర్ వార్డు కార్యాలయంలో ఖాళీగా కూర్చున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బాలానగర్/ఓల్డుబోయిన పల్లి, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఆదివారం నుంచి చేపట్టిన రెండవ విడత కులగణన సర్వేకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కులగణనలో నమోదు చేసుకోకుండా మిస్ అయిన వారికి రెండవసారి కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికి తొలిరోజు ప్రజల నుంచి ఎలాంటి ఆసక్తి కనిపించలేదు. కులగణన సర్వే నిమిత్తం వివరాలు అందజేసేందుకు బాలానగర్ వార్డు కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉన్నప్పటికి ప్రజలు ఎవరూ రాక పోవడంతో సిబ్బంది ఖాళీగానే కూర్చోవాల్సి వచ్చింది. అయితే కులగణన విషయం ప్రజలకు ఇంకా చేరలేదేమో లేక ఆదివారం సెలవు దినమని ప్రజలు కులగణనకు రాక పోవచ్చునునని, సోమవారం నుంచి రావచ్చునని సిబ్బంది తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో కులగణనపై ఇంకా పూర్తి క్లారిటీ రాలేదు. సోమవారం నుంచి అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచి వివరాలు సేకరించనున్నట్లు సమాచారం.

త్వరలో నాలా రిటర్నింగ్ వాల్ పనులు: కార్పొరేటర్ సతీష్‌గౌడ్


హెచ్‌ఐజీ కాలనీవాసుల సమావేశంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఉదయం భరత్‌నగర్ హెచ్‌ఐజీ కాలనీ వాసుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హెచ్‌ఐజీలో ఏర్పాటుచేసిన ఓయో రూమ్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వెంటనే కాలనీ నుంచి దానిని తీసివేయాలని కోరుతూ స్థానికులు కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ ఓయో యజమానితో ఫోన్లో మాట్లాడి వెంటనే కాలనీ నుంచి తొలగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అన్నపూర్ణయ్య, శివకుమార్, సత్యనారాయణ, పాండురంగారావు, బాలకృష్ణ, కృష్ణయ్య, సుదర్శన్‌రెడ్డి, పవన్, సాంభశివరెడ్డి, ఉమావతిగౌడ్, జ్యోతిగౌడ్ పాల్గొన్నారు.

పాడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

విజయ డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి


అమిత్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న పాడి రైతులు

తార్నాక, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పాడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విజయ డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం లాలాపేట్‌లోని విజయ డైయిరీ ఆవరణలో తెలంగాణలోని పలు జిల్లాల నుంచి వచ్చిన పాడి రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులు గత 15 నెలలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా ప్రతి 15 రోజలకు ఒకసారి చెల్లించాల్సిన పాల బిల్లులు 2 నెలలకు ఒకసారి చెల్లించడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లాల్లో పాడి రైతులతో పీఏపీ కమిటీలను ఏర్పాటు చేయాలని, పాడి రైతు ప్రమాదంలో చనిపోతే రూ.1 లక్ష చెల్లించాలని కోరారు. స్పందించిన చైర్మన్ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


రోడ్డుపై కూలెంట్ ఆయిల్

డీసీఎం అదుపు తప్పి.. నేలపై కూలెంట్ ఆయిల్

- పరిస్థితిని చక్కదిద్దిన ట్రాఫిక్ పోలీసులు

బాలానగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): వెల్డింగ్ మిషన్ లోడ్‌తో బాలానగర్ గౌతమీనగర్ పారిశ్రామిక వాడ నుంచి కర్ణాటకకు బయలు దేరి వెళుతున్న డీసీఎం లారీ నర్సాపూర్ చౌరస్తా మూలమలుపు వద్ద టర్న్ చేస్తుండగా అదుపు తప్పింది. దీంతో డీసీఎంలో ఉన్న వెల్డింగ్ మిషన్ కిందపడిపోయింది. మిషన్‌లో ఉన్న కూలెంట్ ఆయిల్ పూర్తిగా నేలపై ఒలికి పోయింది. ఇది గమనించిన స్థానికులు బాలానగర్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. అసలే మూలమలుపు, ప్రధాన రహదారి కావడంతో గంట పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. సంఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్‌కుమార్ సిబ్బందిని రప్పించి క్రేన్ సాయంతో డీసీఎంను, కింద పడిన వెల్డింగ్ మిషన్‌ను పక్కన పెట్టించి నేలపై కారిపోయిన కూలెంట్ ఆయిల్ కారణంగా వాహనదారులు అదుపు తప్పి పడిపోకుండా మట్టిని పోయించి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఈ ఘటనలో ప్రాణ నష్టం గాని ఆస్తి నష్టగానీ జరుగక పోయినప్పటికి డీసీఎం డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి మృతి

వేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం ముగ్గురి మృతి చెందారు. మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్‌ల మార్గమధ్యలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ రైల్వే ఉద్యోగి మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎదురుగా వస్తున్న రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.

రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి


రైలు ఢీకొని మృతి చెందిన గాజుల శ్రీదర్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న రైల్వే ఉద్యోగిని రైలు ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటన మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్‌ల మార్గమధ్యలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. తార్నాకకు చెందిన గాజుల శ్రీదర్(51), సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే వర్క్స్ షాపులో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో ఉద్యోగి. ఆదివారం మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్ మార్గమధ్యలో రైలు పట్టాలు దాటుతుండగా ఆ సమయంలోనే వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టింది. దీంతో బలమైన గాయాలై అతడు అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న ఉమేష్ కుమార్

ప్లాట్ ఫాంపై నిలబడి ఉన్న ఓ ప్రయాణికుడు ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ కోటరి జిల్లా మాల్గా, బాతిసారీ గ్రామానికి చెందిన ఉమేష్ కుమార్(22) సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం మెదటి ప్లాట్ ఫాంపై నిలబడి ఉన్నాడు. రెండో ప్లాట్‌ఫాంపైకి సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు వస్తుండగా జంప్ చేసి, రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరు కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి


సులోచన (ఫైల్)

తిరుమలగిరి ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలి పరిస్థితి విషమించి మృతి చెందింది. కల్లు తాగిన మైకంలో ఓ వృద్ధురాలు శనివారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే.. 95శాతం కాలిన గాయాలతో ఉన్న సులోచనను తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంధ్య చికిత్స నిమిత్తం గాంధీ ఆనుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున చనిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మోతెక్కుతున్న 'అద్దె'ల దరువు

- కేపీహెచ్‌బీలో ఇష్టారీతిగా రెంట్లు పెంచుతున్న ఇంటి యజమానులు
- సామాన్యుడే కాదు.. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కూడా బెంబేలు
- ఒకేసారి 20-35 శాతం పెంచడంతో ఖాళీ చేస్తున్న జనం



కేపీహెచ్‌బీలో ఓ ఇంటికి టూ లెట్ బోర్డు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వీకర్ సెక్షన్.. నేడు ఆ ప్రాంతం కాస్ట్‌లీ ఏరియా. 1985-86 నుంచి 2024 వరకు కూడా అందరికీ అందుబాటు ధరల్లో ఇండ్లు అద్దెకు దొరికే ప్రాంతం. 2025 ఆరంభం నుంచే అద్దెలు ఎడాపెడా పెంచేందుకు ఇళ్ల యజమానులు తీసుకున్న నిర్ణయంతో సామాన్యులు నివసిస్తున్న ప్రాంతంలో ఏ ఇద్దరు కలిసినా ఇదే చర్చ. ఆసియా ఖండంలోనే అతిపెద్దకాలనీగా కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు పేరుగాంచింది. పేద, మధ్య, సంపన్న వర్గాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఇక్కడ పెరుగుతున్న అద్దెలతో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతుండటంతో ఇక్కడి అద్దెలను భరించే స్థోమత లేని వారు ఇతర ప్రాంతాలకు మకాం మార్చే పనిలో నిమగ్నమయ్యారు.

కేపీహెచ్‌బీ ఎల్ఐజీలో రూ.5 వేలకు అద్దెకు ఉంటున్న శ్రీనివాసరావు ఓనర్ ఒక్కసారిగా రూ.8 వేలు పెంచుతున్నారనడంతో అతడు ఏప్రిల్ నెలలో ఖాళీ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. గత 15 ఏళ్లుగా రూ.1000 నుంచి అద్దెకు ఉంటుండగా.. తాజాగా రెండేళ్ల క్రితమే ఇంటి యజమాని రూ.3వేలు పెంచడంతో ఏం చేయాలో అర్థం కాక తాను అంత ఇవ్వలేను ఖాళీచేస్తానని చెప్పడంతో ఓనర్ ఒకే అని చెప్పారట. కనీసం అద్దె తగ్గిస్తారా? అని కోరినా ఉంటే ఉండండి.. లేదంటే ఖాళీ చేయండి అని ఖరాఖండిగా చెప్పడం బాధగా ఉందని వాపోయాడు.

కేపీహెచ్‌బీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2లోని ఎంఐజీల్లో నివాసం ఉంటున్న నాగరాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తన ఇద్దరు పిల్లలతో నాలుగేళ్లుగా నివసిస్తుండగా.. రూ.15 వేలు అద్దె చెల్లిస్తున్నాడు. తను వేరేచోటికి వెళ్తున్నా.. తనకు తెలిసిన వారికి ఇళ్లు ఇస్తారా అంటే రూ.21వేలని ఓనర్ తెలిపాడు.. మీకైనా సరే పెంచాలనుకున్నా, మీరే వెళ్తున్నారని చెప్పడం తనకు మంచిదైందని చెప్పారట. పైన పేర్కొన్న రెండు ఉదాహరణలే కాదు.. ఇలా నెల రోజులుగా కేపీహెచ్‌బీలో అద్దెకు ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

ఈఏడాది 20 శాతానికి పైగా పెంచారు..

నేను 25 ఏళ్లుగా ఇంటి యజమానులకు, అద్దెదారులకు మధ్యవర్తిగా ఉంటూ కమీషన్ తీసుకుంటున్నా. కానీ ఈఏడాది 20 శాతానికి పైగా అద్దెలు పెంచేశారు. గతంలో పేదలు ఉండే ఇళ్లకు కూడా తాజాగా 30 శాతం వరకు అద్దెలు పెంచారు. కూలీ పనులు, చిన్నపాటి ఉద్యోగులేకాదు.. లక్ష జీతం అందుకునే సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కూడా అద్దెలను చూసి భయపడుతున్నారు. ఇంటి అద్దెలకు భయపడి కొన్ని కుటుంబాలు తక్కువ అద్దె ఉండే ఇంట్లో సర్దుకుపోదామని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.



\- నల్లపాటి మురళీధర్‌రావు, కేపీహెచ్‌బీ మూడోఫేజ్

అద్దెలు బాబోయ్ అద్దెలు

కేపీహెచ్‌బీ.. సంపన్న వర్గాలు, వ్యాపార, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఆవాసంగా మారింది. మెట్రో, ఎంఎంటీఎస్, బస్సుల కోసం చేరువలో ఉండటంతో ఇక్కడ నివసించేందుకు ప్రజలు ఎగబడుతున్నారు. దీంతో అద్దెల మీద బతుకుతున్న వారికి ఇది వరమే. కానీ సామాన్యుడు కేపీహెచ్‌బీలో ఎలా జీవించాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ పేర్లు చెప్పి అద్దెలు ఎడా పెడా పెంచుతుండటంతో ఇక్కడ ఉండాలన్న ఆశ ఉన్నా అద్దెల భారంతో ఖాళీ చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నారు. ఎల్ఐజీల్లో రూ.6వేలకు ఇల్లు దొరికే పరిస్థితి లేదు. ఇక అపార్ట్‌మెంట్స్‌లో అయితే సింగిల్ బెడ్‌రూం రూ.12వేల నుంచి రూ.20వేల మధ్య, అలాగే డబుల్ బెడ్‌రూం అయితే రూ.13,500 నుంచి రూ.25వేల వరకు ఉన్నాయి. ఇక ట్రిపుల్, ఫోర్ బెడ్‌రూం, డూప్లెక్స్, పార్కులు, మైదానాలు, బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, స్కూల్స్, కాలేజీలు, మార్కెట్లు, మాల్స్, థియేటర్స్‌కు సమీపంలో ఉండే అపార్ట్‌మెంట్స్, వ్యక్తిగత గృహాలకు అద్దెలు ఎంత అనేది చెప్పలేని పరిస్థితిలో ఉంది.

అద్దెదారులకు సూచనలు ఇవీ..

- ఎడాపెడా అద్దెలు పెంచకుండా ఉండేందుకు సదరు ఇంటి యజమానితో రూ.20 స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్ చేయించుకోవాలి. ప్రతీ ఏట లేదా రెండేళ్లకు ఒకసారి 10శాతం లేదా 15 శాతం పెంచుకునేలా అగ్రిమెంట్ చేయించుకోవడం మంచిది.
- అద్దెకు ఉండే అపార్ట్‌మెంట్ లేదా వ్యక్తిగత గృహం ఏదైనా సరే.. వేసవిలో నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా ఉందా? నెలనెలా మెయింటనెన్స్ ఎంత? అన్నది తెలుసుకున్న తర్వాతనే ఆ ఫ్లాట్‌లో చేరే నిర్ణయం తీసుకోవాలి.
- స్కూల్ లేదా కాలేజీకి వెళ్లే పిల్లలు ఉన్న వారు నివాసం ఉండే ఇంటినుంచి దూరం ఎంత ఉందనేది చెక్ చేసుకోవాలి. ఇంటి వద్దకు ఆయా ఇనిస్టిట్యూషన్స్ బస్సు లేదా వ్యాన్ వస్తుందా అనేది తెలుసుకోవాలి. సదరు ఇంటికి భద్రత ఉందా లేదా అనేది కూడా ముఖ్యమే.
- అద్దెకు ఉండే వారు పిల్లలు ఆడుకునేందుకు మైదానం, కాసేపు సేద తీరేందుకు పార్కులు, కళలు.. నృత్యాలపై ఆసక్తి ఉన్న వారు సమీపంలో శిక్షణా కేంద్రాలు ఉన్నాయా అనేది చూసుకోవాలి. స్కేటింగ్, క్రికెట్ వంటి వాటికోసం ఆరా తీస్తే మంచిది.
- ఇంటికి పదేపదే బంధుమిత్రుల రాకపోకలు ఉంటే కూడా ముందే ఓనర్‌కు చెప్పాలి. పార్కింగ్, నీటి వినియోగం గురించి సమస్య లేకుండా ఉన్న ఇంట్లోకి వెళితే మంచిది. ఇంటికి వచ్చే వారిపై సదరు ఓనర్ ప్రవర్తన ఎలా ఉంటుందనేది చేరకముందే అక్కడ ఉండే వారి నుంచి సమాచారం సేకరించాలి.
- అద్దెకు ఉండే ఇల్లు లేదా అపార్ట్‌మెంట్‌లో ముందుగా బైక్‌లు, కార్లకు పార్కింగ్ అని చెప్పడం కాదు. ఎక్కడ ఇస్తారనేది కూడా స్పష్టత తీసుకున్న తర్వాతనే ఇంటి అడ్వాన్స్ ఇస్తే మంచిది. లేదంటే రోడ్డు మీదే వాహనాలను పార్కింగ్ చేసుకోవాల్సి వస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలి.
- వ్యక్తిగత గృహ సముదాయాల్లో చాలా వరకు రాత్రి సమయాల్లో గేట్లు తీస్తే ఊరుకోరు. మీరు బయటకు పోవడం, రావడం ఎప్పుడనేది ముందే మాట్లాడుకోవడం మంచిది.
- పార్టీలు, దావత్ పేరుతో చీటికి మాటికి సమావేశం అయ్యే ఆలోచన ఉన్న వారు ఆ విషయం ఇంటి యజమానికి తెలియజేయాలి. లేదంటే తక్షణమే ఇల్లు ఖాళీ చేయాలంటారు. ఈ విషయంలో ముందే మేల్కొంటే మంచిది.
- ఇంట్లో ఎంత మంది ఉంటారనేది ముందే చెప్పండి. అలా కాకుండా ముందు ఇద్దరు వచ్చి ఆ తర్వాత అమ్మానాన్న, తమ్ముడు, మరదలు అని చెబితే ఒప్పుకోరు.
- తక్కువ అద్దెకు దొరుకుతుందని ఏ ఇంట్లో పడితే ఆ ఇంట్లో చేరకూడదు. గతంలో ఆ ఇంటి పరిస్థితి ఏంటి? అద్దె తగ్గడానికి కారణాలు ఏంటి? అనేది తెలుసుకున్న తర్వాతే చేరండి. లేదంటే ఆ తర్వాతి సంవత్సరమే 30శాతం వరకు అద్దె పెంచినా ఆశ్చర్యపోనవసరం లేదు.

మైమరిపించిన కూచిపూడి నృత్యం


శిల్పారామంలో కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

మాదాపూర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన సందడిగా సాగింది. శ్రీయవర్మ కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా మండూక శబ్దం, మరకత మణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. లలిత ధనలక్ష్మి శిష్యబృందం కూచిపూడి ప్రదర్శనలో భాగంగా వినాయకకౌతం, బ్రహ్మాంజలి, జతిస్వరం, మూసిక వాహన, శారదాంబ, చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను మైమరిపించారు.


అథర్వవేదం సౌరమంత్రం పఠిస్తున్న వేద పండితులు

గణపతి ఆలయంలో చతుర్థి పూజలు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సంకష్టహర చతుర్థి సందర్భంగా భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ, ఎల్ఐజీ కాలనీలల్లో గల గణపతి ఆలయాల్లో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. భెల్ కాలనీలో గల శ్రీ యోగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని వినాయక ఆలయంలో చతుర్థిపూజలు నిర్వహించారు. అయప్ప స్వామి ఆలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో గల వినాయక స్వామి అంతరాలయాల్లో అభిషేకాలు జరిగాయి. షిర్డీసాయి బాబా దేవాలయంలో గల విజయగణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. గణపతికి పంచామృతాభిషేకం, గరికతో అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు భార్గవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరగగా వేద పండితులు అథర్వవేదంలోని సౌరమంత్ర పుష్పాలను పఠించారు.


లక్ష్మీగణపతికి పూజలు చేస్తున్న భక్తులు

లక్ష్మీగణపతి స్వామికి పూజలు

చందానగర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా ఆదివారం విశేష పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పూజల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు,హోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సిద్ధి, బుద్ధి సమేత లక్ష్మీగణపతి స్వామికి ఆగమన శాస్త్ర యుక్తంగా కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, వేదపండితులు, భక్తులు ఉన్నారు.

భవానీ శంకరాలయంలో విశేష పూజలు

చందానగర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): చందానగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయంలోని శ్రీభవానీ శంకరాలయంలో ఆదివారం విశేష పూజలు చేశారు. భవానీ శంకరస్వామికి అభిషేక అర్చనలు, నిత్యహోమం, గజవాహనసేవ, పుష్పాలంకరణ చేశారు. సాయంత్రం స్వామివారికి శాస్త్రయుక్తంగా కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన అభిషేక్‌గౌడ్‌తో నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, రాహుల్‌సింగ్ సిద్ధు

కాంగ్రెస్ పార్టీలో చేరిన అభిషేక్‌గౌడ్

గచ్చిబౌలి, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణయూత్ అధ్యక్షుడు అభిషేక్ గౌడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అతడు ఏఐసీసీ కిసాన్‌వింగ్ కోఆర్డినేటర్, పంజాబ్ రాష్ట్ర మాజీ సీఎం రాజేందర్ కౌర్ కుమారుడు రాహుల్‌సింగ్ సిద్ధు, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అభిషేక్‌గౌడ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో శ్రీకృష్ణయూత్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అడ్వైజర్ రాజు, సునీల్, నాయకులు గిరిబాబు, సౌందర్యరాజన్, యాదగిరిబాబు, సౌందర్యరాజన్ పాల్గొన్నారు.



బీసీ కమిషన్ ఆధ్వర్యంలో కులగణనపై కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కులగణనపై అవగాహన

రాయదుర్గం, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ కమిషన్, జీహెచ్ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో పాల్గొనని వారి కోసం ఆదివారం టీఎన్‌జీఓ కాలనీలో బీసీ కమిషనర్ మెంబర్ సురేందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కులగణన సర్వేలో పాల్గొంటే కలిగే లాభాలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఆదివారం ప్రారంభమైన ఈ అవగాహన కార్యక్రమాలు పలుచోట్ల ఈనెల 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సురేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బి.ప్రేమ్‌కుమార్, ఇన్‌చార్జి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.కిరణ్, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

రామాలయంలో బ్రహ్మోత్సవాలు


ఉత్సవ ద్రవ్యాలను సమర్పిస్తున్న పాలకమండలి సభ్యులు


విశేష పుష్పాలంకరణతో దర్శనమిచ్చిన స్వామివారు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి) : విశేషహోమాలు.. అర్చనలతో ఆదివారం ఎంఐజీకాలనీలో గల రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిత్యపూజలతో పాటు విశేష హోమాలు, అర్చనలు జరిగాయి. స్వామి వారి మూలమూర్తులకు నిత్య అభిషేకాలు, పుష్పార్చనలు, సహస్రనామార్చనలు జరిగాయి. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో విశేష నవగ్రహారాధన, హోమాలు జరిగాయి. సాయంత్రం పంచ సూక్త పరమాత్మిక సర్వదైవత్య హోమం, మన్యూసూక్త విశేష హోమం.. దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణ చార్యుల పర్యవేక్షణలో జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు పూజాద్రవ్యాలు సమర్పించి ఉత్సవంలో పాల్గొన్నారు. కాగా సోమవారం నిత్యపూజలు, దివ్యతిరు కల్యాణం జరుగనుంది.


యూత్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోటివేటివ్ స్పీకర్ ఎం.బాలలత, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్య

ఘనంగా యూత్ ఫెస్టివల్

రాయదుర్గం, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): 'యూత్ ఫర్ ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ సొసైటీ' ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన థీమ్ సేనోటు డ్రగ్స్‌గా నిర్ణయించారు. యువతలో అవగాహన పెంచేందుకు, ప్రతిభను ప్రోత్సహించేందుకు డ్యాన్స్, సింగింగ్, మిస్టర్ అండ్‌మిస్ యుఓహెచ్ పోటీలను ఏర్పాటు చేశారు. వేడుకకు ముఖ్యఅతిథిగా సివిల్స్ ర్యాంకర్, మోటివేటివ్ స్పీకర్ ఎం.బాలలత, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్య, డిప్యూటీ చీఫ్ వార్డెన్ డాక్టర్ ముత్తు, శ్రీజ, కిరణ్‌కుమార్ హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు సామాజిక స్పృహను పెంపొందించేందుకు ఈ ఫెస్టివల్ వేదికగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంఘం నాయకులు శివయాదవ్, లక్కీ, మేఘనా, చంద్రశేఖర్, సూర్యవర్ధన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యే గాంధీకి కాలనీ సమస్యలు వివరిస్తున్న శిల్పవ్యాలీ వాసులు

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ శిల్పవ్యాలీ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆదివారం వివేకానందనగర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. సీసీరోడ్లు, వీధి దీపాలు, తాగునీటి వ్యవస్థను మెరుగు పరచాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన గాంధీ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని, అసంపూర్తి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శిల్పవ్యాలీ వాసులు ధీరజ్, గౌతమ్, విద్యాసాగర్, గోవర్ధన్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, దిలీప్, బాబురావు, మణికంఠ, ఆనంద్, మోహన్, వినయ్, ప్రణీత్, మనోహర్, ప్రవీణ్, సంపత్ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న పంపింగ్ మెయిన్‌కు 900 ఎంఎం దయావాల్వులు అమర్చనున్నారు. ఈ పనులు సోమవారం ఉదయం6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదు.

- ఓ అండ్‌ఎం డివిజన్-6 ఫతేనగర్, ఓఅండ్ ఎం డివిజన్-9 కూకట్‌పల్లి, భాగ్యనగర్, వివేకానందనగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్‌నగర్, మోతీనగర్, గాయత్రీనగర్, బాబానగర్, కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హస్మత్‌పేట్
- ఓ అండ్ ఎం డివిజన్-12 చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజుల రామారం, సూరారం, ఆదర్శ్‌నగర్, భరత్‌సింగ్‌నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ ● ఓ అండ్ ఎం డివిజన్-14 చెర్లపల్లి, సాయిబాబానగర్, రాధిక
- ఓ అండ్ ఎం డివిజన్-15 కొండాపూర్ బోయిన్స్, మాదాపూర్‌లోని కొన్ని ప్రాంతాలు ● ఓ అండ్ ఎం డివిజన్-17 హఫీజ్‌పేట, మియాపూర్
- ఓ అండ్‌ఎం డివిజన్-21 కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం ● ఓ అండ్ ఎండి డివిజన్-22 నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్

'సెవెన్ సీటర్స్‌కు ప్రత్యేక డ్రైవ్'

హైదర్‌నగర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో ట్రాఫిక్ పోలీసులు 'సెవెన్ సీటర్స్ ఆటోల ప్రత్యేక డ్రైవ్' ఆదివారం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల దురుసుగా వ్యవహరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వీటిపై పోలీసులకు ఫిర్యాదు లు రావడంతో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ జానయ్య ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలులేని 10 ఆటోలను సీజ్ చేశారు. తాగి ఆటో నడుపుతున్న రవీంద్ర అనే డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

నేడు రూ.5.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మియాపూర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సోమవారం రూ.5.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 10గంటలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వరదనీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. శ్రీలగార్డెన్ కాలనీలో వంశి గెలాక్సీ అపార్ట్‌మెంట్ సమీపంలో రూ.18లక్షల సీసీరోడ్డు, జేపీఎన్‌నగర్ ప్లాటినం స్కూల్ మెయిన్ రోడ్డు సమీపంలో రూ.42 లక్షలతో సీసీరోడ్డు, గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు రూ.5కోట్లతో వరదనీటి కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.


ఆటోమేటిక్ బీపీ కియోస్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఆటోమేటిక్ బీపీ కియోస్క్ ప్రారంభం

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నల్లచెరువు పార్కులు ఆటోమేటిక్ బీపీ కియోస్క్, హోలిస్టిక్ హాస్పిటల్ ఎండి డాక్టర్ వీఎస్ రామచంద్ర, సీనియర్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. బీపీ కియోస్క్, పార్కులో ఉదయం వాకింగ్ చేసుకునే వారికి రక్తపోటు కియోస్క్‌లు అపాయింట్‌మెంట్ అవసరం లేకుండా ప్రజలు తమరక్తపోటును సులభంగా తనిఖీ చేయడంలో సహాయపడతాయన్నారు. అధిక రక్తపోటు గురించి అవగాహన పెంచడంలో కూడా ఇవి సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మార్కెటింగ్ మేనేజర్ చంద్రశేఖర్, సంతోష్, ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : మాధవరం

ఓమ్ని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జన్, గైనకాలజీ ప్రాథమిక పరీక్షలు చేశారు.

చందానగర్‌లో నేడు ప్రజావాణి

చందానగర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. సమస్యలను లిఖితపూర్వకంగా ఇచ్చి పరిష్కరించేంచుకునేందుకు ఇది చక్కటి వేదికని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.


హైదరాబాద్ రన్నర్స్ క్లబ్- 2025లో రన్‌లో పాల్గొన్న రన్నర్స్

ఉత్సాహంగా రన్..

రాయదుర్గం, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీలో ఉత్సాహభరితంగా సాగిన హైదరాబాద్ రన్నర్స్ క్లబ్-2025లో పలువురు రన్నర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. 16వ ఎడిషన్ క్లబ్‌రన్‌లో 10కె, ఆఫ్‌మారథన్ 21.1కిలోమీటర్, 25కె, 5కె కిలోమీటర్ వంటి పలు విభాగాల్లో రన్ నిర్వహించారు.

ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి అన్విత గ్రూప్ డైరెక్టర్ విజయరాజు, శ్రీరాం లైఫ్ సీఓఓ అతుల్‌శర్మ, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినిత్, పాల్గొని జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ వెంట్‌లో పలువురువిద్యార్థులు, వర్సిటీ సిబ్బంది, నగరం నుంచి సుమారు 2వేల మంది రన్నర్లు పాల్గొన్నారు. ఇందులో హాఫ్‌మారథన్‌లో పురుషుల విభాగంలో అవిక్ పాల్ విన్నర్‌గా నిలవగా, మహిళా విభాగంలో నెలస్వి మగోగ్, 10కె రన్‌లో చౌదరి, మహిళా విభాగంలో కిట్టు విన్నర్‌లుగా నిలిచారు. అతిథులు టాప్ త్రి విన్నర్లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ రన్నర్స్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొన్నారు.

రాజీవ్‌గృహకల్పలో మందుబాబుల ఆగడాలు

● పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు

నిజాంపేట్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలో ఖాళీ స్థలం పక్కన షెడ్‌లలో బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జోరందుకుంటున్నాయి. ఈ బెల్టుషాపుల కారణంగా మద్యం తాగిన మందుబాబులు పగలు, రాత్రి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ సీసాలు పడేయడం, రాత్రయితే చాలు బూతు మాటలు, కేకలతో వీరంగం సృష్టిస్తున్నారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురు తిరిగి దాడిచేస్తారోనన్న భయంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాజీవ్ గృహకల్ప పక్కన బెల్టుషాపుల కోసం, షెడ్‌లను వేసుకున్న కొందరు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. ఆ షెడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో మందు బాబులు నానా హంగామా సృష్టిస్తున్నారు. ఈ సమస్యతో రాత్రివేళ మహిళలు పెద్దలు అటుపక్కన వెళ్లాలన్నా భయపడుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మందుబాబుల ఆగడాలు మితిమీరి పోతున్నాయి. ఈ విషయంలో కనీసం ప్రజాప్రతినిధులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మొన్నటి వరకు కార్పొరేటర్ల పరిపాలన ఉండే వారు కూడా ఈ సమస్యను నివారించలేక పోయారు. కనీసం ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారుల జోక్యంతో పోలీసులు తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని గృహకల్ప వాసులు కోరుతున్నారు.



బెల్టుషాపుల వద్ద, ఖాళీ స్థలంలో మద్యం తాగుతున్న మందుబాబులు

బెల్టుషాపులతో ఘర్షణలు



నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప 31వ డివిజన్‌లో విచ్చలవిడిగా మద్యం లభిస్తుంది. బెల్టుషాపుల పేరుతో మద్యం విక్రయదారులు పేదల రక్తాన్ని పీలుస్తున్నారు. ముఖ్యంగా యువకులు రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యం తాగుతున్నారు. బెల్టుషాపుల్లో మద్యం కొనుగోలు చేసి ఖాళీ ప్రదేశాల్లో తాగుతున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో మందు బాబుల ఘర్షణ పడుతూ, కేకలు వేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనిపై ఎక్సైజ్, పోలీసులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

- రాంచందర్‌నాయక్, స్థానికుడు


ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు పీసరి కృష్ణారెడ్డి, తదితరులు

బోరు నీటి సౌకర్యం కల్పించాలి

● ఎంపీ ఈటలకు బీజేపీ నాయకుల వినతి

దుండిగల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద 3,5,8వ బ్లాకులకు బోరునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ ప్రజలకు బోరు నీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను విన్న ఎంపీ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే బోరును మంజూరు చేయాలని ఆదేశించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో రెండు బోర్లు వేశారని, మరో మూడు బోర్లకు ఎంపీ పర్యవేక్షణలో ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎంపీని కలిసిన వారిలో డబుల్ బెడ్ రూం నివాసులు గణేష్, మధు, శ్రీనివాస్, షణ్ముఖ్, లత, జయమ్మ, ఆర్పీ లక్ష్మి, హసీన, రఫ్రీన్ బేగం ఉన్నారు.


రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు

రోడ్డుపై మురుగు.. పరుగు

గాజులరామారం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ శిర్డీహిల్స్ ప్రధాన రోడ్డులో మూడు నెలల నుంచి రోడ్డుపై మురుగునీరు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మురుగునీటి నుంచి దుర్వాసన వెదజల్లడమే కాక రాకపోకలు సాగించే వాహనదారులు రోడ్డుపై జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు నీటిని ఓ అపార్టుమెంట్ నుంచి పైపుద్వారా రోడ్డుపైకి వదలడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగునీరును దారిమళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి: డీసీ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): నేరుగా ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణిని నిర్వహిస్తున్నామని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని సమస్యలపై ఫిర్యాదు చేస్తే సత్వరమే పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు. పెద్ద సమస్యలైతే ప్రతిపాదనలు రూపొందించి అంచెలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.


తొలగించిన డబ్బా

స్వచ్ఛ టాయ్‌లెట్స్ డబ్బా తొలగింపు

గాజులరామారం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చుచేసి ప్రధాన కూడళ్ల జనసంచారం ఉన్న ప్రాంతాల్లో స్వచ్ఛ టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేశారు. అధికారులు వాటి నిర్వాహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఇదే అదనుగా భావించిన కొందరు వ్యక్తులు అధికారులు ఏర్పాటు చేసిన స్థలం నుంచి డబ్బాలు తీసివేసి చెత్తకుప్పలో పడేచారు. గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట అధికారులు స్వచ్ఛ టాయ్‌లెట్స్‌ను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదే స్థలంలో డబ్బాను తీసివేసి ఆ స్థలాన్ని వ్యాపార కేంద్రంగా మార్చుకున్నారు. దీంతో స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు టాయ్‌లెట్స్‌కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని సన్మానిస్తున్న కాలనీ వాసులు

ఎంఎన్‌రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎంఎన్‌రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్.గోవర్ధన్‌రెడ్డిని కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రధాన కార్యదర్శిగా పి.శంకర్, ట్రెజరర్‌గా జి.భరత్, సంఘం సభ్యులు జి. కిరణ్‌కుమార్, డి.శ్రీనివాస్, పి.హరికృష్ణ, కెపికె. ప్రసాద్‌లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కాలనీ వాసులు నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం హర్షణీయం అన్నారు. కాలనీ వాసులకు నేను రుణపడి ఉంటానన్నారు. కమ్యూనిటీ హాల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

● యువకుడితో పాటు ఇరు కుటుంబ సభ్యులపై కేసు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహం చేసుకుంటున్న యువకుడితో పాటు కుటుంబ సభ్యులపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు చెందిన ఓ మైనర్ బాలిక(16)ను ఎన్సీనగర్‌కు చెందిన ఓ యువకుడు(23) కొంపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఆదివారం వివాహం చేసుకుంటున్నారనే సమాచారంతో శిశు సంక్షేమ శాఖ అధికారులు దాడులు చేశారు. ఆమె మైనర్‌గా అని తేలడంతో పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిశు సంక్షేమ శాఖ అధికారుల ఫిర్యాదుతో యువకుడితో పాటు ఇరు కుటుంబాల సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. మైనర్ పేరు తెల్పకపోయినా.. పోలీసులు మేజర్ అయిన అబ్బాయి పేరు, వివరాలను దాచిపెట్టడం అనుమానాలకు తావిస్తోంది.

గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా గాయపడిన వ్యక్తి మృతి

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లి పురపాలక సంఘం దూలపల్లిలోని సాయిరాం సైకిల్ స్టోర్ వెనకభాగంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా ఈ నెల 5వ తేదీన రాత్రి మంటలు చెలరేగి ఇద్దరికి గాయాలయ్యాయి. తీవ్రగాయాలకు గురైన రతన్‌లాల్(58) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి జాతర

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జున స్వామి జాతర ఆదివారం వైభవంగా జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ మెట్‌కానీగూడ, రాజీవ్‌గాంధీనగర్ నెలకొని ఉన్న మల్లికార్జునస్వామి జాతర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. జాతరలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు. ప్రత్యేకపూజలు చేసి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. జాతర సందర్భంగా ఉదయం 4 గంటలకు స్వామివారిని మేల్కొలుపుట, 8 గంటలకు కట్నం పెట్టుట, 12 గంటలకు సదర్ పట్నం నిర్వహించారు. స్వామివారి జాతరకు ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.


కమిటీ సభ్యులతో కొలన్ హన్మంత్‌రెడ్డి

ఎమ్మెల్యే వివేకానంద్ పూజలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద్ మల్లికార్జునస్వామి జాతరలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. జాతరలో కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ, విజయ్‌రామిరెడ్డి, పోలే శ్రీకాంత్, కస్తూరి బాల్‌రాజ్, మూసా ఖాన్, కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్‌రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు స్పందన కరువు

కుత్బుల్లాపూర్/పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ఆదివారం సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. గతంలో ప్రభుత్వం ఇంటింటికి ఎన్యుమరేటర్లను పంపించి సర్వే నిర్వహించగా కొందరు ఆసక్తి చూపలేదనే వాదనలు రావడంతో ప్రభుత్వం మరోసారి అలాంటి వారి కోసం అవకాశం కల్పించింది. ఆదివారం ప్రారంభమైన సర్వే ఈనెల 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే సిబ్బంది ఇంటికి వచ్చి సర్వేను చేస్తారు. దీనికి తోడు ఆన్‌లైన్‌లో కూడా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఆయా ప్రాంతాలలోని వార్డు కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అధికారులు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రజలు ఎవరూ రాకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వార్డు కార్యాలయాలు ఎవరూ లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అందులో ఆదివారం సెలవు కావడమా..? లేక ఇష్టం లేకనా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేసినప్పుడే స్పందించకపోవడమే నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు.



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో దరఖాస్తుదారుల కోసం ఎదురు చూస్తున్న అధికారులు

ఉత్సాహంగా రన్..

రాయదుర్గం, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉత్సాహ భరితంగా సాగిన హైదరాబాద్ రన్నర్స్ క్లబ్-2025లో పలువురు రన్నర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. 16వ ఎడిషన్ క్లబ్‌రన్‌లో 10కె, ఆఫ్‌మార్తన్ 21.1కిలోమీటర్, 25కె, 5కె కిలోమీటర్ వంటి పలు విభాగాల్లో రన్ నిర్వహించారు. ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి అన్విత గ్రూప్ డైరెక్టర్ విజయరాజు, శ్రీరాంలైఫ్ సీఓఓ అతుల్‌శర్మ, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, పాల్గొని జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ వెంట్‌లో పలువురువిద్యార్థులు, వర్సిటీ సిబ్బంది, నగరం నుంచి సుమారు 2వేల మంది రన్నర్లు పాల్గొన్నారు. ఇందులో హాఫ్‌మార్తన్‌లో పురుషుల విభాగంలో అవిక్‌పాల్ విన్నర్‌గా నిలవగా, మహిళా విభాగంలో నెలస్పి మగోగ్, 10కె రన్‌లో చౌదరి, మహిళా విభాగంలో కిట్టు విన్నర్‌లుగా నిలిచారు. అతిథులు టాప్ త్రి విన్నర్లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ రన్నర్స్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్ రన్నర్స్ క్లబ్- 2025లో రన్‌లో పాల్గొన్న రన్నర్స్


యూత్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోటివేటివ్ స్పీకర్ ఎం.బాలలత, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్య

ఘనంగా యూత్ ఫెస్టివల్

రాయదుర్గం, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): 'యూత్ ఫర్ ఇన్‌క్లూజివ్ అండ్ సస్టెనబుల్ సొసైటీ' ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన థీమ్ సేనోటు డ్రగ్స్‌గా నిర్ణయించారు. యువతలో అవగాహన పెంచేందుకు, ప్రతిభను ప్రోత్సహించేందుకు డ్యాన్స్, సింగింగ్, మిస్టర్ అండ్‌మిస్ యుఓహెచ్ పోటీలను ఏర్పాటు చేశారు. వేడుకకు ముఖ్యఅతిథిగా సివిల్స్ ర్యాంకర్, మోటివేటివ్ స్పీకర్ ఎం.బాలలత, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగలయ్య, డిప్యూటీ చీఫ్ వార్డెన్ డాక్టర్ ముత్తు, శ్రీజ, కిరణ్‌కుమార్ హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు సామాజిక స్పృహను పెంపొందించేందుకు ఈ ఫెస్టివల్ వేదికగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంఘం నాయకులు శివయాదవ్, లక్కీ, మేఘనా, చంద్రశేఖర్, సూర్యవర్ధన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గాంధీకి కాలనీ సమస్యలు వివరిస్తున్న శిల్పావ్యాలీ వాసులు

కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

హైదర్‌నగర్, ఫిబ్రవరి16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ శిల్పావ్యాలీ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆదివారం వివేకానందనగర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. సీసీరోడ్లు, వీధి దీపాలు, తాగునీటి వ్యవస్థను మెరుగు పరచాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన గాంధీ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని, అసంపూర్తి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శిల్పావ్యాలీ వాసులు ధీరజ్, గౌతమ్, విద్యాసాగర్, గోవర్ధన్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బాబురావు, మణికంత, ఆనంద్, మోహన్, వినయ్, ప్రణీత్, మనోహర్, ప్రవీణ్, సంపత్ పాల్గొన్నారు.


శిల్పారామంలో కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

మైమరిపించిన కూచిపూడి నృత్యం

మాదాపూర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన సందడిగా సాగింది. శ్రీయవర్మ కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా మండూకశబ్దం, మరకత మణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. లలిత ధనలక్ష్మి శిష్యబృందం కూచిపూడి ప్రదర్శనలో భాగంగా వినాయకకౌతం, బ్రహ్మాంజలి, జతిస్వరం, మూసిక వాహన, శారదాంబ, చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను మైమరిపించారు.


పూజలు చేస్తున్న వివేకానంద్, కమిటీ సభ్యులు

వైభవంగా లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

షాపూర్‌నగర్ , ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): అంగరంగ వైభవంగా లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలను తొలగించి శుభాలను చేకూర్చేది లక్ష్మీ గణపతి స్వామి అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, యాదగిరి, అధ్యక్షుడు వెంకట నరసయ్య, నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాథ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే పనిచేయాలి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే పనిచేయాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్‌లోని జయరాంనగర్‌లో రూ. 90 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన కార్పొరేటర్ చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైన ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసినపుడే ప్రజలు గుర్తుపెట్టుకొంటారన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎం. హరినాథ్, ఉపాధ్యక్షుడు భిక్షపతి, కోశాధికారి చంద్రయ్య, స్థానిక నాయకులు సిద్దిరాములు, సంపత్‌మాధవరెడ్డి, నరేందర్‌రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెంకట్రాంనగర్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సూరారం ప్రాంతంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, వింగ్ టూల్స్‌లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా జీడిమెట్ల ప్రాంతంలో 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 220 కేవీ లైన్‌లో చెట్లు నరికే కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని షాపూర్‌నగర్ ఏఈ ఈఎస్ఆర్ కృష్ణ తెలిపారు.

చందానగర్‌లో నేడు ప్రజావాణి

చందానగర్, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి మృతి

వేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం ముగ్గురి మృతి చెందారు. మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్‌ల మార్గమధ్యలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ రైల్వే ఉద్యోగి మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎదురుగా వస్తున్న రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.

రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి


రైలు ఢీకొని మృతి చెందిన గాజుల శ్రీదర్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న రైల్వే ఉద్యోగిని రైలు ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటన మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్‌ల మార్గమధ్యలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. తార్నాకకు చెందిన గాజుల శ్రీదర్(51), సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే వర్క్‌షాపులో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో ఉద్యోగి. ఆదివారం మౌలాలి- చర్లపల్లి రైల్వే స్టేషన్ మార్గమధ్యలో రైలు పట్టాలు దాటుతుండగా ఆ సమయంలోనే వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టింది. దీంతో బలమైన గాయాలై అతడు అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న ఉమేష్ కుమార్

ప్లాట్ ఫాంపై నిలబడి ఉన్న ఓ ప్రయాణికుడు ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ కోటరి జిల్లా మాల్గా, బాతిసారీ గ్రామానికి చెందిన ఉమేష్ కుమార్(22) సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం మెదటి ప్లాట్ ఫాంపై నిలబడి ఉన్నాడు. రెండో ప్లాట్‌ఫాంపైకి సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు వస్తుండగా జంప్ చేసి, రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతి


సులోచన (ఫైల్)

తిరుమలగిరి ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు పరిస్థితి విషమించి మృతి చెందింది. కల్లు తాగిన మైకంలో ఓ వృద్ధురాలు శనివారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే.. 95శాతం కాలిన గాయాలతో ఉన్న సులోచనను తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంధ్య చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున చనిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.